క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

నందలూరు (రాజంపేట) : ఒంటిమిట్ట 132 కేవీ ఎస్ఎస్‌లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున నందలూరు మండలంలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈఈ మురళీధర్‌రెడ్డి తెలిపారు. కావున వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన కోరారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చిన్ననాటి స్నేహితుల అపూర్వ కలయిక

రాజంపేట టౌన్ : పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్‌లో 1990వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు సోమవారం తాము చదువుకున్న పాఠశాలలోనే కలుసుకున్నారు. దాదాపు 34 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులు కలుసుకోవడంతో వారిలో ఆనందం ఉరకలేసింది. కొంతమంది చాలా ఏళ్ల తరువాత కలుసుకోవడంతో ఒక్కసారి ఆలింగనం చేసుకొని తమ ఆనందాన్ని స్నేహితులతో పంచుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఇంటికి వెళ్లే సమయంలో బరువెక్కిన హృదయాలతో వెనుదిరిగారు.

ఓటును అమ్ముకోవద్దు

రాయచోటి టౌన్ : నోటుకో.. మద్యానికో నీ ఓటును అమ్ముకోవద్దని జై భారత్ ఉద్యమ సంస్థ జాతీయ అధ్యక్షులు ఖాదిజ్ఞాని యోద వంశీ చోడవరం అన్నారు. సోమవారం రాయచోటి ఐసీడీసీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన నీ ఓటును ఓటును అమ్ముకోవద్దనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చిందన్నారు. అలాంటి ఓటును మనం మందు బాటిల్‌కో.. వంద నోటుకో అమ్ముడుపోతే రేపు మన భవిష్యతు తరాలకు అన్యాయం చేసిన వారమవుతామన్నారు. అనంతరం జస్ట్ ఓట్ క్యాంపెయిన్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస రెడ్డి, నాగరాజరావు, శివనాగయ్య, శ్రీనివాసరాజు, సుధాకర రావు, వలి, కుమారి, చెన్నయ్య, బాలిపోగు ఖదీరయ్య, జిల్లెల హరిత, అబ్బవరం రెడ్డెమ్మ, రెహానా పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ చైతన్య

రాజంపేట : రాజంపేట రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ చైతన్య కౌన్సెలింగ్ ఇచ్చారు. స్థానిక సీఐ మంజునాథరెడ్డి సర్కిల్ కార్యాలయంలో సోమవారం నందలూరు, పెనగలూరు, పుల్లంపేట మండలాలకు చెందిన రౌడీషీటర్లను స్టేషన్‌కు పిలిపించారు. కౌన్సెలింగ్‌కు 70 మంది రౌడీషీటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ చైతన్య మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడరాదని హెచ్చరించారు. ఒకవేళ రౌడీషీటర్లు ఎన్నికల్లో గొడవలకు దిగితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైభవంగా కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

పెనగలూరు (ఓబులవారిపల్లె): మండలంలోని సింగారెడ్డిపల్లి పంచాయతీ కంబాలకుంట బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సోమవారం కల్యాణం వైభవంగా జరిగింది. గత మూడు రోజుల నుంచి వేదపండితులు హోమాలు నిర్వహించారు. సింగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనరసయ్య, పార్వతమ్మ దంపతులు కల్యాణం జరిపించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను సి.జయరాం, వెంకటలక్ష్మమ్మ దంపతులు ఆలయానికి అందజేశారు. రాత్రి ఊరేగింపు కార్యక్రమం పురవీధులలో నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త వెంకటసుబ్బయ్య తెలిపారు.

వలంటీర్ల రాజీనామా

చిన్నమండెం : మండల పరిధిలోని జోనమల, దిగువగొట్టివీడు గ్రామాలకు చెందిన వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ రామకృష్ణకు సోమవారం అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తున్నామని, ప్రజలకు సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తున్నారని వలంటీర్లు మనస్తాపం చెందారు. మొబైల్ సిమ్స్, డివైస్‌లు ఇప్పటికే తీసేసుకున్నారని చెప్పారు.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

లక్కిరెడ్డిపల్లె : ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ జీవన్ గంగనాథబాబు అన్నారు. సోమవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో సీఆర్‌పీఎఫ్ కేంద్ర బలగాల కమాండెంట్ విక్రంతోపాటు లక్కిరెడ్డిపల్లి సీఐ జీవన్ గంగనాథబాబు, ఎస్ఐ విష్ణువర్ధన్, సిబ్బందిచే కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్, స్పెషల్ పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

ఆదర్శంగా జగనన్న సంక్షేమ పథకాలు

- మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం జగనన్నను ఆశీర్వదించాలి
- ఎగువగొట్టివీడు, గోరాన్‌చెరువు గ్రామాలలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి జననీరాజనాలు



గాలివీడు: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి: ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ నాయకులు

గాలివీడు : జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం గాలివీడు మండలం ఎగువగొట్టివీడు, గోరాన్‌చెరువు గ్రామాలలో శ్రీకాంత్ రెడ్డి భారీగా వెంట నడిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల సందోహం మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎగువ గొట్టివీడు, గోరాన్ చెరువు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో శ్రీకాంత్ రెడ్డి ఇంటింటికి వెళ్లారు. అభివృద్ధి, సంక్షేమ లబ్ధిని వివరించి, వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

శ్రీకాంత్‌రెడ్డిని అక్కున చేర్చుకున్న ముస్లిం కుటుంబాలు

ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఎగువ గొట్టివీడు కస్బాలో ఇంటింటా ముస్లిం మైనార్టీలు ఆత్మీయ స్వాగతాలు పలికారు. ఈ సందర్భంగా మైనార్టీలు మాట్లాడుతూ నాడు స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించారని, నేడు సీఎం జగన్ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించారని, ప్రభుత్వ, నామినేటెడ్ పదవుల్లో ఊహించని విధంగా మైనార్టీలకు అగ్రతాంబూలం ఇచ్చారని శ్రీకాంత్‌రెడ్డికి తెలియజేశారు. వైఎస్ కుటుంబానికి తాము అండగా ఉంటామని మైనార్టీలు స్పష్టం చేశారు. ఏకిల కులస్తులను బీసీలో చేర్చిన ఘనత దివంగత సీఎం వైఎస్సార్‌దేనని ఎగువ గొట్టివీడు గ్రామంలోని ఏకిల కుటుంబాలు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఎదుట పేర్కొన్నారు. వైఎస్సార్ తమను ఓసీ నుంచి బీసీలలోకి మార్చడంతోనే రిజర్వేషన్లు వర్తించి విద్య, ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. ఆయన చేసిన మేలు మరువలేమంటూ సీఎం వైఎస్ జగన్ వెంటే నడుస్తామంటూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి సంతోషంగా తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గడికోట సుదీప్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు వేదమూర్తి రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆవుల నాగభూషన్ రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఖాదర్‌మొహిద్దీన్(ఎస్‌కే), సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, మల్లికార్జున నాయుడు, కేశవరెడ్డి, వెంకటాద్రి, ఉమాప్రభాకర్, మాజీ ఎంపీపీ బండి చిన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి, సర్పంచ్‌లు నారాయణ, కేశవరెడ్డి, దేరంగుల నారాయణ, ఎంపీటీసీలు చిన్నరెడ్డి, మాజీ ఎంపీటీసీ చీపాటి చిన్నపరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మా అమర్‌నాథరెడ్డి, మాజీ ఎంపీటీసీ అబ్దుల్ రెహమాన్, మైనార్టీ నాయకులు మస్తాన్ వలి, వల్లిసాబ్, శ్రీరాములు, సచివాలయం కన్వీనర్ మహేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన 50 కుటుంబాలు

రాయచోటి : రాయచోటి మున్సిపాల్టీ పరిధిలోని మాసాపేటలో 50 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం సాయంత్రం మాసాపేటలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాసాపేటకు చెందిన ఎంవిఎల్ఎస్ లారీ ఓనర్ కరీమ్ సోదరుల కుటుంబాలు, గగ్గటూరి మస్తాన్, లాయర్ అజంతుల్లా, వల్లూరి ఫతుల్లా జబ్బార్, కరీమ్, కలాం, కరిముల్లా, చిన్న మస్తాన్, మహబూబ్ బాషా, కాలేషా, చిన్న కరిముల్లా, లంబు బాషా, కలీమ్, మగ్బూల్, అబ్దుల్ కలామ్, మస్తాన్, చిన్న కాలేషా కుటుంబాలు పార్టీలో చేరి కండువాలు కప్పుకున్నారు. ప్రతి కుటుంబానికి అందుతున్న సంక్షేమం, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే వైఎస్సార్‌సీపీలోకి చేరామని ఈ సందర్భంగా కండువా కప్పుకున్న వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, స్థానిక నాయకులు సుగవాసి శ్యామ్, జీఎండీ ఇమ్రాన్, ఇర్షాద్, అల్తాఫ్, పూలుకుంట రెడ్డన్న, వాణిజ్య విభాగం సంయుక్త కార్యదర్శి విక్కీ దేవేంద్ర కుమార్, వేంపల్లి అమీర్ బాషా, జావిద్, ఫిరోజ్, యువనాయకులు మస్తాన్, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, దత్తప్రసాద్, మోక్షిత్, మణి, జగదీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి కాముకుడు శ్రీకాంత్‌రెడ్డి



చిల్లీస్ ఫయాజ్‌బాషా

రాయచోటి అర్బన్ : వివాదాల జోలికి వెళ్లే చరిత్ర ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి లేదని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా అన్నారు. సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లుగా ప్రశాంతంగా అభివృద్ధి చెందుతున్న రాయచోటిలో టీడీపీ నేతలు అలజడులు సృష్టిస్తూ భయానక వాతావరణం కల్పించేందుకు ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. శాంతి కాముకుడిగా, అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించే నేతగా శ్రీకాంత్‌రెడ్డి పేరుందన్నారు. ఎమ్మెల్యే ఏనాడు ఘర్షణలకు, భూ ఆక్రమణలకు తావు ఇవ్వలేదన్నారు. భూ ఆక్రమణలకు పాల్పడిన వారంతా మీవెంటే ఉన్నారన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేని టీడీపీ నేతలు ప్రశాంతంగా ఉన్న రాయచోటిలో అలజడులు సృష్టించే ప్రయత్నం చేయడం తగదన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే తనతో టచ్‌లో 30శాతానికి పైగా వైఎస్ఆర్‌సీపీ నేతల పేర్లను టీడీపీ అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి వెంటనే బయటపెట్టాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా టీడీపీ నేతలు అసత్య ప్రచారాలను మానుకోవాలన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

పెనగలూరు (ఓబులవారిపల్లె) : పెనగలూరు మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో జరుగుతుందని ఎంపీడీఓ వరప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి మండలాధ్యక్షురాలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు.

వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకుందాం

విస్తృత ప్రచారంలో రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి



సుండుపల్లె మండలం తిమ్మసముద్రంలో ఓటు అభ్యర్థిస్తున్న ఆకేపాటి అమరనాథరెడ్డి

సుండుపల్లె(రాజంపేట) : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి అన్నారు. సుండుపల్లె మండలంలో మూడవ రోజున సోమవారం తిమ్మసముద్రం పంచాయతీ దిగువపల్లె, చింతలయ్యగారిపల్లె, లగిశెట్టివాండ్లపల్లె, రెడ్డంపల్లె, వడ్లపల్లెతోపాటు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే పేదలకు న్యాయం జరుగుతుంది. సంక్షేమం అందుతుందన్నారు. అన్ని వర్గాలు మేలు చేకూరే విధంగా పాలన కొనసాగుతోందన్నారు. జగన్‌కు వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేక విమర్శలు, కుట్రలు చేస్తున్నారన్నారు. ఏపీ సీఎంకు జరిగిన దాడిని కూడా డ్రామా అని పేర్కొనడం అవివేకమన్నారు. ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అజంతమ్మ, మండల కన్వీనరు రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు రెహిమాన్‌ఖాన్, సింగల్‌విండో అధ్యక్షుడు మధుసూదనరెడ్డి, యర్రపురెడ్డి అజంతారాణి, ఆరంరెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి, కొత్తపల్లె మోహన్ రెడ్డి, లగిశెట్టి శంకర్, సర్పంచులు ఆకుల శ్రీనివాసులు, రామాజయచంద్ర, జెడ్పీటీసీ ఇస్మాయిల్, నాగేంద్రనాయక్, చంద్రనాయక్, రహీంబాషా, కలీంబాషా, స్థానికసంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

సుపరిపాలన వైఎస్ జగన్‌తోనే సాధ్యం



ప్రచారంలో రమేష్ కుమార్ రెడ్డి, నాయకులు

సంబేపల్లె : సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రాన్ని సుపరిపాలన దిశగా అడుగులు వేయించింది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం శెట్టిపల్లి పంచాయతీ అడవికమ్మపల్లె, దొడ్డిసిద్దయ్యగారిపల్లె, ఎగువ హరిజనవాడలలో యువనాయకులు అనిరుద్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. రాయచోటి, రాజంపేట పార్లమెంట్ స్థానాలకు జరిగే ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులైన గడికోట శ్రీకాంత్ రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తద్వారా జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకొని సుపరిపాలన అందించడంలో మనవంతు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, జయనారాయణరెడ్డి, పెద్దబిడికి సర్పంచ్ వెంకటరమణ నాయక్, సుబ్బరాయుడు, ఉమామహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపుతోనే రాయచోటి అభివృద్ధి



మైనార్టీ మహిళను ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే సతీమణి శివలలిత

రాయచోటి : ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపుతోనే రాయచోటి నియోజకవర్గం అభివృద్ధిని సాధ్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత అభిప్రాయపడ్డారు. సోమవారం రాయచోటి పట్టణంలోని 4, 5, 6, 7వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, స్థానిక కౌన్సిలర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. కొత్తపల్లె ప్రాంతాలలో ఇంటింటి ప్రచారానికి వచ్చిన శివలలితకు స్థానిక మైనార్టీ మహిళలు ఘనస్వాగతం పలికారు. ఐదు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ లబ్ధిని కరపత్రాల రూపంలో ప్రజలకు అందజేశారు. ఆమె వెంట కౌన్సిలర్లు హారూన్ బాషా, ఎస్ఏ జబివుల్లా, రౌనక్ బాషా, ఇర్ఫాన్‌లతోపాటు ఇతర వార్డు కౌన్సిలర్లు జానం రవీంద్ర, వెంకట్రామిరెడ్డి, ఈశ్వర్ ప్రసాద్, జానం రాధ, నాయకులు ఉమర్, జాఫర్, అలీఖాన్, కొలిమి న్యామత్, కొలిమి ఇనాయత్, వైఎస్సార్‌సీపీ ఖదీర్, అబూజర్, నవాజ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తనయుడి గెలుపు కోసం తండ్రి ప్రచారం



ప్రచారానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు, గ్రామస్తులు

రామాపురం : తనయుడు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గెలుపు కోసం ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని గోపగుడిపల్లె పంచాయతీలోని గ్రామాల్లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోపగుడిపల్లె కస్బా, గొల్లపల్లి, ఆడపాల మాలపల్లి, కాంపల్లి దళితవాడ గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమం తెలియజేస్తూ, చేసిన అభివృద్ధిని వివరించారు. రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి కోసం తన కుమారుడు శ్రీకాంత్‌రెడ్డిని, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ మాసన వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో మార్కెట్ కమిటీ చైర్మన్

అభివృద్ధి, సంక్షేమం జగన్‌మోహన్‌రెడ్డికి రెండు కళ్లలాంటివని, రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేయడం మన అందరి కర్తవ్యమని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మండలంలోని గోపగుడిపల్లె గ్రామం గొల్లపల్లి నుంచి లక్కిరెడ్డిపల్లె మాజీ శాసనసభ్యులు గడికోట మోహన్ రెడ్డితో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లలో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

సీఎం వైఎస్ జగన్ వెంటే ప్రజలు

- కూటమి పార్టీల ఆరాచకాలకు ప్రజలే బుద్ధి చెబుతారు
- ఎన్నికల ప్రచారంలో ఆకేపాటి తనయుడు సాయిభరత్‌రెడ్డి



ఎస్.రాజంపేటలో జై జగన్ అంటూ నినదిస్తున్న మహిళలు, స్థానికులు



వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

సిద్దవటం : అరాచకాలు సృష్టించి రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకుంటున్న కూటమి పార్టీల(టీడీపీ, జనసేన, బీజేపీ)ను ప్రజలు బంగాళాఖాతంలో కలపడం ఖాయమని ఆకేపాటి సాయిభరత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం మండలంలోని వంతాటిపల్లి, మూడు ఎస్సీ కాలనీలు, ఎస్. రాజంపేట, వెలుగుపల్లి, జంగాలపల్లె, కమ్మపాలెం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ఐదేళ్ల పాలనలో చేసిన సంక్షేమాన్ని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌కు వస్తున్న జనాదరణను చూసి ఓర్వలేక పెత్తందారీ పన్నాగాల్ని రాబోవు ఎన్నికల్లో పేద ప్రజలే తిప్పికొడతారన్నారు. అన్ని పార్టీలు ఏకమైనా వైఎస్ జగన్‌కు ప్రజాదరణ ముందు నిలవలేరన్నారు. ఐదేళ్ల సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్ వెంటే ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలను గెలిచి తీరతామంటూ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, పల్లె సుబ్బరామిరెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, కో–ఆప్షన్ సయ్యద్‌నూర్, స్థానిక పార్టీనాయకులు శివారెడ్డి, బూసి శేఖర్‌రెడ్డి, కె.లక్ష్మిరెడ్డి, బండి నాగమునిరెడ్డి, కె.సుబ్బారెడ్డి, కొండారెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, జ్యోతి లక్ష్మిరెడ్డి, కె.వి. సుబ్బయ్య, ఎస్.వెంకటసుబ్బయ్య, బండి లక్ష్మిరెడ్డి, జంగిటి గంగాధర్, భవనాశి క్రిష్ణ, నాయూబ్ రసూల్, ముక్కర వెంకటసుబ్బారెడ్డి, గోపాలస్వామి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సీపీలోకి 20 కుటుంబాలు చేరిక

మండలంలోని ఎస్.రాజంపేట గ్రామానికి చెందిన 20 కుటుంబాలు సోమవారం ఆకేపాటి సాయిభరత్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఎస్.రాజంపేట గ్రామానికి చెందిన సిద్దవటం వెంకటసుబ్బయ్య, గంగాధర్, క్రిష్ణ, సహదేవ్, బి.గణేష్, అఖిల్, షేక్ నాగూర్, గంగులయ్య, మరికొందరికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి, వల్లిచాన్, మాచనూరు సుబ్బారెడ్డి, క్రిష్ణ చైతన్య, అయ్యవారునాయుడులు పాల్గొన్నారు.

నీటి కష్టాలు లేకుండా చేశాం

సిద్దవటం : మండలంలో వేసవిలోనూ తాగునీటి కష్టాలు లేకుండా చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని ఆకేపాటి భరత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వంతాటిపల్లెలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల టక్కోలి గ్రామంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసుబ్రమణ్యం రెండు బిందెలు చూపిస్తూ నీటి ఎద్దడి ఉందంటూ తెలియజేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. నియోజకవర్గంపై సవతి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ హయాంలో నీటి కోసం భగీరథ ప్రయత్నం చేశామన్నారు. వాటర్ హెడ్ ట్యాంకుకు పైప్‌లైన్ కనెక్షన్ ఇచ్చిపైప్‌లైన్ ద్వారా ఇంటింటికి నీటి సరఫరాను నిరంతరాయంగా జరుగుతుందన్నారు. అలాగే మా ప్రభుత్వంలో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు సురక్షిత తాగునీరు అందిస్తున్నామన్నారు. అసలు మా పంచాయతీ అభివృద్ధి గురించి మీకేమి తెలుసునని మాట్లాడుతున్నారు. ప్రతి పంచాయతీలో సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్‌లు నిర్మించి గ్రామాల్లోనే పాలన అందిస్తున్నామన్నారు. అభివృద్ధిపై ఎప్పుడైనా, ఎక్కడైనా తాము చర్చకు సిద్ధమని, మీరు ఏం చేశారో చెప్పగలరా అంటూ సవాల్ విసిరారు.

సీఎం సలహాదారు సోదరుడి హఠాన్మరణం



రక్కసి చెంగల్ రెడ్డి

ఓబులవారిపల్లె : రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట గ్రామానికి చెందిన ముఖ్యమంత్రి సలహాదారు రక్కసి ధనుంజయ రెడ్డి సోదరుడు, ఏపీఎండీసీ ఉద్యోగి రక్కసి చెంగల్ రెడ్డి (46) అనారోగ్యంతో హైదరాబాదులో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. ఏపీఎండీసీ మంగంపేట బ్రాంచ్‌లో మృతుడు చలానా ఇష్యూవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. కొంతకాలంగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి తుది శ్వాస విడిచాడు. ఆయన మృతిపట్ల ఏపీఎండీసీలో పనిచేస్తున్న అన్ని కార్మిక సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ప్రజల ఆశీస్సులే వైఎస్ జగన్‌కు శ్రీరామరక్ష



నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

రాయచోటి : ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడుతున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజల ఆశీస్సులే శ్రీరామరక్ష అని వైఎస్సార్‌సీపీ ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బసిరెడ్డి సిద్దారెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి రూరల్ మండలం గొర్లమొదివీడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన స్థానిక నాయ కులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిపై జరిగిన దాడిని ఖండిస్తూ గ్రామంలో నిరసన తెలిపారు. సీఎం జగన్ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండడాన్ని జీర్ణించుకోలేక టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేషులు కొంతమందిని ప్రేరేపించి వారితో ఈ దారుణానికి ఒడిగట్టారని ఆరోపించారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ గెలుపు కోసం పని చేద్దాం

మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి



రమేష్ కుమార్ రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

లక్కిరెడ్డిపల్లె : నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపుకోసం అందరం పని చేద్దామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇటీవల వైఎస్సార్‌సీపీలోకి చేరిన ఆయనను సోమవారం పలువురు వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డిని గజమాల, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రమేష్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రతి అర్హుడి సంక్షేమ పథకాలు అందించిందన్నారు. మండలంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమం, అభివృద్ధిని తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని చెప్పారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఆర్ పల్లి ఎంపీటీసీ పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్కిరెడ్డిపల్లి సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎర్రంరెడ్డి, మద్దిరేవుల సింగిల్ విండో ప్రెసిడెంట్ సిద్దగ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజేంద్రనాథ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే పేదరికం నిర్మూలన



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎన్ఆర్ఐ నాయకులు

రాజంపేట టౌన్ : పేదరికం నిర్మూలన కావాలంటే మళ్లీ జగన్ సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అరేబియన్ గల్ఫ్ వైడ్ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇలియాస్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఈడిగపాళెంవీధిలో సోమవారం ఇలియాస్, వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు ఖాజామోహిద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సీఎంగా వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు కూలంకషంగా వివరించి తద్వారా జరిగిన మేలు గురించి తెలియజేశారు. అనంతరం ఇలియాస్ విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ విజయం కోసం ప్రచారం చేసేందుకు తాము గల్ఫ్ నుంచి వచ్చామన్నారు. రాజంపేట ఎమ్మెల్యేగా ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి విజయానికి తమవంతు విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎన్ఆర్ఐ నాయకులు, స్థానిక నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ముక్కా సురేందర్ రెడ్డి, ఖాజామొహిద్దీన్, గోవిందు నాగరాజు, గోవిందు బాలకృష్ణ, గౌస్‌ఖాన్, గిరిధర్, రాజేంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహాభారత యజ్ఞం ప్రారంభం



ప్రారంభమైన మహాభారత యజ్ఞం

చిన్నమండెం : మండల పరిధిలోని రెడ్డివారిపల్లెలో సోమవారం మహాభారత యజ్ఞం నిర్వహించారు. భాగవతారిణి స్వర్ణలత మహాభారత యజ్ఞం ప్రారంభించారు. ఈ సందర్భంగా యజ్ఞ ప్రాంగణంలో పూజాది క్రతువులను శాస్త్రోక్తంగా జరిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడి పంటలతో కళకళలాడేలా చూడాలని వారు వేడుకున్నారు.